Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

గురువారం, మే 22, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం వాయిదా

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1వ తేదీ నుంచి థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ప్రస్తుతానికి వాయిదా పడింది. ఈ విషయమై మంగళవారం తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఉదయం నుంచి

(మిగతా 2వ పేజీలో)





## రాహుల్ గాంధీని నిందించి చేతకానితనం బయట పెట్టుకున్నారు

### ::: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భం గా సీఎం రేవంత్ మాట్లాడుతూ. రాజీవ్ గాంధీని స్మరించు కోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయ డమేనని అన్నారు. ఆర్థిక సరళీకృత విధానాలకు మూలం రాజీవ్ గాంధీ పహల్గం ఘటన తర్వాత గాంధీ నీ 1971 లో పాకిస్తాన్ ను చెరపట్టిన ఇందిరాగాంధీని గుర్తు చేసుకున్నామని అన్నారు. పాకిస్తాన్ కి శాశ్వత గుణ పాటం చెప్పారు ఇందిరా గాంధీ. అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగిన పుడు అమెరికా మధ్య వర్తిత్వం

(మిగతా 2వ పేజీలో)



పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మరణించడం మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టమనే చెప్పాలి. ఆపరేషన్ కగార్ పేరిట తరుముతున్న సాయుధ పోలీసు బలగాలు..మరోవైపు ముంచుకొస్తున్న ఆనారోగ్య సమస్యలు.. కొన్నేళ్లుగా మావోయిస్టు పార్టీ కేడర్‌ను సతమతం చేస్తున్నాయి.



# మావోయిస్టు హెడ్ ఎన్‌కౌంటర్

## తాజా ఎన్‌కౌంటర్‌లో సుప్రీం కమాండర్ కేశవరావు మృతి .. మావోయిస్టులకు కోలుకోలేని దెబ్బ

### ఒకవైపు 'కగార్'తో తరుముతున్న బలగాలు

### మరోవైపు వెంటాడుతున్న అనారోగ్య సమస్యలు .. తుడిచిపెట్టుకుపోతున్న పార్టీ నాయకత్వం



హైదరాబాద్, మే 21 (వాయిస్ టుడే)

మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌లో మరణించడం మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టమనే చెప్పాలి. ఆపరేషన్ కగార్ పేరిట తరుముతున్న సాయుధ పోలీసు బలగాలు..మరోవైపు ముంచుకొస్తున్న ఆనారోగ్య సమస్యలు.. కొన్నేళ్లుగా మావోయిస్టు పార్టీ కేడర్‌ను సతమతం చేస్తున్నాయి. ప్రధానంగా మావోయిస్టు సెంట్రల్ కమిటీలో ఉన్న నాయకులంతా ఐదుపదుల వయస్సు దాటినవారే కావడంతో ఏదో ఒక రకమైన ఆరోగ్య సమస్య వారిని వెంటాడుతూనే ఉంది. కొందరు కీలక నేతలను అనారోగ్యంతో కోల్పోతే, మరికొందరు ఎన్‌కౌంటర్లలో హతమవడం మావోయిస్టులను కలవర పెడుతోంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సెంట్రల్ కమిటీ మెంబర్ కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ జూన్ 2023లో మృతి చెందారు. అంతకుముందే మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, సెంట్రల్ కమిటీ మెంబర్ యాపా నారాయణ (హరిభూషణ్) కరోనాతో మృతి చెందారు. మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ మెంబర్ అక్కిరాజు హరగోపాల్ అలియాస్ రామకృష్ణ (ఆర్కే) సైతం కిడ్నీలు ఫెయిల్ అవడం ఇతర అనారోగ్యంతో బాధపడుతూ బస్తర్ అటవీ ప్రాంతంలో చనిపోయారు. ఇక సెంట్రల్ కమిటీలోని కొందరు నేతలు సొంతగా నడవలేని స్థితిలోనూ ఉన్నట్టు సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర సాయుధ బలగాల నుంచి

(మిగతా 2వ పేజీలో)

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

### ఇళ్ల మంజూరుపై సానుకూలంగా స్పందించిన మంత్రులు

### రాష్ట్ర రెవెన్యూ, ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రులకు టీయుడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రాలు



పెద్దపల్లి : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని వినతి పత్రాలు అందించగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి నట్లు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ తదితరులు తెలిపారు. జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోటలో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరైన మంత్రులకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రాలు అందజేశారు. జిల్లాలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తున్న విధంగా 250 గజాల ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కోసం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ పథకానికి బదులు రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించాలని, వివిధ కారణాల వల్ల మృతి చెందే జర్నలిస్టులకు రైతు బీమా వలే రూ.10 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించాలనీ కోరారు. అక్రిడిటేషన్ కార్డు గల జర్నలిస్టులందరికి ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే విధంగా చొరవ చూపాలని,

(మిగతా 2వ పేజీలో)

## కరీంనగర్ లో ఉగ్రవాద వ్యతిరేక దినం సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

- ర్యాలీని ప్రారంభించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- ఉగ్రవాద నిర్మూలనే మోదీ ప్రభుత్వ లక్ష్యం
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అంతమొందించాల్సిందే
- పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చింది
- ఉగ్రవాద నిర్మూలనకు యుద్ధంలో పాల్గొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు
- ఉగ్రవాద శిబిరాల ధ్వంసంతో దేశ సైనిక సత్తా ప్రపంచానికి తెలిసింది ::: కేంద్ర మంత్రి బండి సంజయ్




ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద వ్యతిరేక దినం సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని కేంద్ర మంత్రి బండి సంజయ్ జెండా ఊపి ప్రారంభించడం తోపాటు విద్యార్థులతో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతిజ చేయించారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్దంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు. యాంటీ టెర్రరిజం డే సందర్భంగా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

## పాలనా చేతగాక.. విమర్శలు

### : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, మే 21, (వాయిస్‌టుడే ) : కాంగ్రెస్ చెప్పుకున్న ప్రజాపాలన కాస్త పర్సంటేజీల పాలనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తమ అవినీతి కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్ నోటీసుల డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. 17 నెలలుగా పాలన చేతకాక, ఇచ్చిన దొంగ హామీలను ఎలా అమలు చేయాలో తెలియక, తమ కమీషన్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చుడానికే కాళేశ్వరం కమిషన్‌తో కేసీఆర్‌కు నోటీసులు ఇప్పించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ చెప్పుకున్న ప్రజాపాలన కాస్త పర్సంటేజీల పాలనగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తమ అవినీతి కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్ నోటీసుల డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. 17 నెలలుగా పాలన చేతకాక, ఇచ్చిన దొంగ హామీలను ఎలా అమలు చేయాలో తెలియక, తమ కమీషన్ల అవినీతి నుంచి ప్రజల దృష్టి మరల్చుడానికే కాళేశ్వరం కమిషన్‌తో కేసీఆర్‌కు నోటీసులు ఇప్పించారని కేటీఆర్ అన్నారు. ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు నల్గొండకు వెళ్లిన కేటీఆర్.. అక్కడ మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వంలో 20 నుంచి 30 శాతం కమీషన్లు, పర్సంటేజీలు ఇవ్వకపోతే ఏ పని జరగదని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి చాంబర్ ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేసిన ఘటన కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి పరాకాష్ట అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే పాలన చేతగాక ప్రజలకు ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం చతికిలపడిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఒక విఫల ప్రయోగంగా చూపించే బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగంగానే కేసీఆర్‌కు నోటీసులు వచ్చాయని మండిపడ్డారు. ఎన్ని నోటీసులు ఇచ్చినా అవన్నీ దూదిపింజల్లా తేలిపోతాయని స్పష్టం చేశారు. దేశంలోని న్యాయవ్యవస్థ మీద తమకు అపార గౌరవం ఉందని.. ముమ్మాటికీ ధర్మమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తెలంగాణకు మేలు చేసిన వారిని దేవుడు కాపాడుతాడన్న నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కమీషన్ల కోసం కక్కుర్తి పడటంతో వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని కేటీఆర్ ఆరోపించారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటివరకు ఆ నిర్మాణ సంస్థ మీద చర్యలు తీసుకోలేదని.. కనీసం విచారణ కూడా జరపలేదన్నారు. వట్టెం పంప్ హౌస్ మునగడం, పెద్దవాగు ప్రాజెక్టు రెండుసార్లు కొట్టుకుపోవడం మీద కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరపలేదని చెప్పారు. బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న మతలబు ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 3 నెలలు గడుస్తుంటే

(మిగతా 2వ పేజీలో)

మొదటిపేజీ తరువాయి)

## రాహుల్ గాంధీని నిందించి చేతకానితనం బయట పెట్టుకున్నారు



కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గాడు. రాహుల్ గాంధీని నిందించి చేతగాని తనం బయట పెట్టుకున్నారు. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు. మీ గొప్పలు చెప్పుకోండి మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకోవాలని అన్నారు. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు. వాళ్ళ గురించి ఏం మాట్లాడం దేశం ఇప్పుడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## పాలనా చేతగాక.. విమర్శలు



అందులో నుంచి శవాలను తీసే సోయి ఈ ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. అసలు ఆ టన్నెల్ ఎందుకు కూలిందో చెప్పే తెలివి ముఖ్యమంత్రికి, మంత్రులకు లేదని అన్నారు. సమర్థవంతమైన ప్రభుత్వం ఉంటే ఈ మూడు నెలల కాలంలో మంగళ గ్రహం నుంచి కూడా మనుషులను తిరిగి తెచ్చేదని చెప్పారు. కానీ ఈ చేత కానీ ప్రభుత్వానికి టన్నెల్ నుంచి చనిపోయిన వారి శవాలు తెచ్చే శక్తి లేదని విమర్శించారు.కమిటీల పేరుతో, విచారణల పేరుతో కాలయాపన చేస్తూ ఆరు గ్యారంటీల అమలును పక్కనపెడదామనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయత్నాలను చూస్తూ ఊరుకోమని కేటీఆర్ హెచ్చరించారు. నెలకు 2,500 రూపాయలు ఎప్పుడు ఇస్తావని అడుగుతున్న కోటి 68లక్షల మంది ఆడబిడ్డల తరపున, తులం బంగారం ఏది అని అడుగుతున్న ఆడపిల్లల తల్లిదండ్రుల తరపున, నెలకు 4000 రూపాయల పెన్షన్ ఎప్పుడిస్తావని అడుగుతున్న పెద్దమనుషుల తరపున ప్రభుత్వంతో బీఆర్ఎస్ కొట్లాడుతుందని తెలిపారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు .. ఇళ్ల మంజూరుపై సానుకూలంగా స్పందించిన మంత్రులు

జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో 50 నుంచి 75% వరకు రాయితీ కల్పించాలని, జిల్లా కేంద్రంతో పాటు మంథని, సుల్తానాబాద్, ఆయా మండల కేంద్రాల్లో ప్రెస్ భవన్ ల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు.

**ఇళ్ల స్థలాలపై కలెక్టర్ కు ఫోన్ చేసిన మంత్రి శ్రీధర్ బాబు..**

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు గాను ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో గుర్తించాలని శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు ఫోన్ చేసి ఆదేశించారు. స్థలాలు గుర్తించగానే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామని, ఈ విషయమై పెద్దపల్లి, రామగుండం శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కలిసి మాట్లాడుకుని తమ సమస్యను పరిష్కరిస్తామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్రసంపత్ కుమార్ గౌడ్, రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమూర్తి యాదవ్, భూకల సారయ్య, సీనియర్ జర్నలిస్టులు గుడ్ల శ్రీనివాస్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, ముత్యాల క్రిష్ణ మూర్తి, మల్లేష్ యాదవ్, కల్వల శంకర్, తిరుపతి గౌడ్, లక్ష్మీపతి, అశోక్, సతీష్ రెడ్డి, రంజిత్, నాగపురి తిరుపతి, జె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## థియేటర్లను మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం వాయిదా

నిర్మాతలు, పంపిణీదారులతో జరిగిన వేర్వేరు సమావేశాల్లో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ మేరకు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. థియేటర్లను నడుపుతూనే ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడినట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే ఉదయం 11 గంటలకు తెలుగు ఫిలిం ఛాంబర్ ప్రతినిధులు తెలుగు రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి సుమారు 40 మంది డిస్ట్రిబ్యూటర్లు హాజరైనట్లు సమాచారం. అనంతరం, సాయంత్రం 4 గంటలకు తెలుగు నిర్మాతలతో ఛాంబర్ పెద్దలు చర్చలు జరిపారు. ఈ రెండు సమావేశాల్లోనూ థియేటర్ల మూసివేత ప్రతిపాదనపై వాడివేడిగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలలో అత్యధిక శాతం మంది సభ్యులు థియేటర్ల సమ్మెకు సుముఖత చూపలేదని, ప్రదర్శనలు కొనసాగిస్తూనే సమస్యలను పరిష్కరించుకునే దిశగా కృషి చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలో క్యూబ్ సమస్యలపై కొన్ని రోజుల పాటు థియేటర్లు మూసివేయడం, అలాగే నటీనటుల పారితోషికాల విషయంలో కొన్ని రోజుల పాటు షూటింగులు నిలిపివేయడం వంటివి జరిగాయని, అయితే ఆ రెండు సందర్భాల్లోనూ ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాలేదని పలువురు సభ్యులు గుర్తుచేశారు. ఈ అనుభవాల దృష్ట్యా, ఈసారి థియేటర్లు మూతపడకుండా, సినిమాలు ప్రదర్శిస్తూనే సమస్యలకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని వారు సూచించారు. ప్రస్తుతం పైరసీ, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు, ఓటీటీ వేదికల ప్రభావంతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం గణనీయంగా తగ్గిపోయిందని డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు మే 30 నుంచి పలు సినిమాలు వరుసగా విడుదల కానున్నాయని,ఇలాంటి కీలక సమయంలో థియేటర్లు మూసివేస్తే పరిశ్రమకు మరింత నష్టం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. కాబట్టి, థియేటర్ల మూసివేత కార్యక్రమాన్ని పునరాలోచించుకుని, తెలుగు సినిమా పరిశ్రమ అభివృద్ధికి సహకరించే విధంగా తోడ్పడాలని ఎగ్జిబిటర్లకు వారు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలతో జూన్ 1 నుంచి జరగాల్సిన థియేటర్ల బంద్ ప్రస్తుతానికి ఆగిపోయినట్లేనని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తదుపరి చర్చల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు పడనున్నాయి.

# మావోయిస్టు హెడ్ ఎన్‌కౌంటర్



తప్పించుకుని తిరగడం వారికి కష్టమవుతోందనే వాదనలు ఉన్నాయి. ఇంతకీ ఎవరీ సంబాల కేశవరావు? ఆయన హిస్టరీ ఏంటీ, మావోయిస్టు పార్టీ కీలక ఘటనల్లో ఆయన పాత్ర ఏంటో చూద్దాం.

**ఛత్తీస్‌గఢ్ అడవుల్లో సంబాల కేశవరావు మృతి**

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పోలీలులకు, మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరికొందరు గాయాలపాలయ్యారు. మృతి చెందిన వారిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈయన్నే గగన్న అని కూడా పిలుస్తారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత. 2018లో నాటి మావోయిస్టు ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల గణపతి అనారోగ్య కారణాల వల్ల నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకోగా, పార్టీలో సీనియర్ అయిన సంబాల కేశవరావు ఆ బాధ్యతలు స్వీకరించారు. సెంట్రల్ మిలిటరీ కమిషన్ బాధ్యతలు నిర్వరిస్తున్నారు.

**మెరుపు దాడులకు మారు పేరు సంబాల**

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాల్లోనీ జీయన్నపేట గ్రామానికి చెందిన వ్యక్తి కేశవరావు. 1955లో ఆయన జన్మించారు. మావోయిస్టు పార్టీ అంతటిని నడుపుతున్న కీలక నేతగా సంబాల కేశవరావు ఉన్నారు. పోలీస్ మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న అగ్రనేత సంబాల కేశవరావు. ఇతను సైనిక వ్యూహకర్తగా పార్టీలో పేరు ఉంది. పీఎల్‌జీఏ అంటే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ మిలటరీ విభాగానికి నాయకత్వం వహించి భద్రతా బలగాలపై ఎన్నో దాడులకు పాల్పడ్డారు. గెరిల్లా వ్యూహాలను అమలు చేయడంలో అత్యంత నైపుణ్యం ఉన్న నాయకుడిగా పేరు. పేలుడు పదార్థాల నిపుణిడిగా పార్టీ ఆయన్ను గుర్తించింది. సంబాల కేశవరావు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఆయుధ వ్యాపారులతో మంచి సంబంధాలు కలిగిన కీలక నేత. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర,, ఒడిశా వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక గెరిల్లా దాడుల్లో సంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు చెబుతారు. ఆపరేషన్ కగార్ టార్గెట్‌లో ఉన్న అగ్రనేత .

**సంబాల కేశవరావు నాయకత్వంలో జరిగిన మిలటరీ ఆపరేషన్లు**

1. 2003 లో చంద్రబాబుపై దాడి తిరుపతి సమీపంలోని అలిపిరి ఘాట్ రోడ్డు, వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళే మార్గంలో 2003 అక్టోబర్ 1వ తేదీన నాటి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కాన్వాయ్‌పై మావోయిస్టులు అత్యంత శక్తివంతమైన క్లెమోర్ మైన్‌లు రిమోట్ ద్వారా పేల్చి దాడికి పాల్పడ్డారు. బుల్లెట్ ప్రూఫ్ కారులో ప్రయాణిస్తున్న చంద్రబాబు భుజం, కాలుకు గాయాలయ్యాయి. కాన్వాయ్‌లోని పోలీసులు, దగ్గర్లో ఉన్న ప్రజలు గాయపడ్డారు. ఈ దాడికి ప్రధాన సూత్రధారి సంబాల కేశవరావని పోలీసులు నిర్ధారించారు. ఏకంగా సీఎంపైనే ఈ దాడికి పాల్పడటం దేశవ్యాప్తంగా చర్చాంశనీయంగా మారింది. ఎంతో భద్రత ఉండే వీఐపీ వాహణ శ్రేణిపై జరిపిన ఈ దాడితో భద్రతా లోపాలు బయటపడ్డాయి. ఈ దాడి తర్వాత దేశంలో వీఐపీ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. చంద్రబాబుకు జెడ్ ప్లక్ క్యాటగిరీ భద్రత ఏర్పాటు చేశఆరు.

**2. దంతేవాడ దాడి ప్రధాన సూత్రధారి సంబాల కేశవరావు**

ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు చేసిన దాడి దేశ చరిత్రలోనే ఘోరమైన దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. 2010 ఏప్రిల్ 6వ తేదీన సీఆర్పీఎఫ్‌కు చెందిన 75 మంది పోలీసులు, ఒక స్థానిక పోలీసుతో కలిసి కూంబింగ్ చేస్తుండగా మావోయిస్టులు అంబుష్ వేసి దాడి చేశారు. తుపాకులతో కాల్పులు, గ్రెనెడ్లు, ఐఈడీలను పేల్చి సీఆర్పీఎఫ్ దళాలపై మావోలు విరుచుకుపడ్డారు. దీంతో 76 మంది మృత్యువాత పడ్డారు. ఈ దాడిలో 300 మందికిపైగా మావోయిస్టులు పాల్గొన్నట్లు పోలీసులు అంచనా వేశారు. ఈ దాడుల సూత్రధారి సంబాల కేశవరావేనని పోలీసులు తెల్చిచెప్పారు.

**రాజకీయ నాయుకులే లక్ష్యంగా జరిగిన అతి పెద్ద దాడి జీరంఘాట్ దాడి**

జీరం ఘాట్ దాడి మే 25, 2013న జరిగింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జీరం ఘాట్‌లో మావోయిస్టులు జరిపిన దాడుల్లో 27 మంది మరణించారు. ఇది చాలా కీలకమైన దాడిగా చెబుతారు. రాజకీయ నాయకులు టార్గెట్‌గా జరిపిన దాడుల్లో ఇదే అతి పెద్ద దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా, దర్భలోయలో జీరం ఘాట్ వద్ద జగదల్పూర్ - సుక్మా హైవేపై ఈ దాడి జరిగింది. 2013లో జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బస్తర్ ఏరియాలో పరివర్తన యాత్ర నిర్వహించింది. సుక్మా జిల్లా నక్సల్స్ అత్యంత ప్రభావితం చూపే ప్రాంతం. ఓ రకంగా చెప్పాలంటే మావోయిస్ట్ పార్టీ ప్రకటించిన రెడ్ కారిడార్ ప్రాంతంగా చెప్పవచ్చు. పరివర్తన యాత్రలో పాల్గొన్న చత్తీస్‌ఘడ్ కాంగ్రెస్ నాయకులే లక్ష్యంగా మావోయిస్టులు అంబుష్ వ్యూహాన్ని అమలు చేశారు. ఏకే 47, ఇన్సాస్ రైఫిల్స్, గ్రెనెడ్లు, ఐఈడీ, ఆటోమెటిక్ ఆయుధాలతో కాంగ్రెస్ నేతల వాహన శ్రేణిపై ఆకస్మిక దాడి జరిపారు. దాదాపు 200 మంది మావోయిస్టులు ఇందులో పాల్గొన్నారు. ఈ దాడిలో 27 మంది మరణించారు. ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి సల్వాజుడుం సృష్టికర్త మహేంద్ర కర్మ ఈ దాడిలో మరణించారు. మావోలకు వ్యతిరేకంగా ప్రత్యేక దళం సల్వాజుడుంను రూపొందించి ఉద్యమం నడిపిన వ్యక్తి మహేంద్ర కర్మ. ఆయనతోపాటు ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందకూమర్ పటేల్, ఆతని కుమారుడు దినేశ్ పటేల్, మాజీ కేంద్రమంత్రి విద్యాచరణ్ శుక్లా, మాజీ ఎమ్మెల్యే ఉదయ మద్లియార్, దాదాపు 10 మంది సెక్యూరిటీ సిబ్బంది, ఇతర కాంగ్రెస్ కార్యకర్తలు ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. దీనికి మాస్టర్ మైండ్ సంబాల కేశవరావేనని పోలీసులు చెబుతున్నారు.

**4. 2019లో గడ్చిరోలి ప్రతీకార దాడికి సూత్రధారి**

మహరాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన ఐఈడీ బాంబు దాడిలో 15 మంది సీ -60 కమాండోలు ప్రాణాలు కోల్పోయారు. వారితోపాటు ఒక సామాన్య పౌరుడు చనిపోయారు. ఈ దాడి 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగింది. ఎన్నికల వేళ మావోయిస్టులు తన ఉనికిని చాటుకోవడం కోసం చేసినట్లు పోలీసులు భావించారు. అంతేకాకుండా 2018లో గడ్చిరోలి లో జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 40 మంది మావోయిస్టులు చనిపోయారు. దీనికి ప్రతీకారంతో ఈ దాడి చేసినట్లు మావోయిస్టులు చెప్పారు. 2019 మే 1వ తేదీన రాత్రి దాదాపూర్ గ్రామంలో రహదారి నిర్మాణ పనులకు సంబంధించిన 30కుపైగా వాహనాలను తగులబెట్టారు. ఈ సమాచారంతో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లోని 15 మంది సీ-60 కమాండోలు స్థానిక డ్రైవర్‌తో కలిసి పురాడా పోలీస్ స్టేషన్ నుంచి వాహనంలో వెళ్తుండగా లెందరీ నుల్లా అనే ప్రాంతం వద్ద ఉన్న కల్వర్ట్ కింద ఐఈడీలు పేల్చారు. దీంతో డ్రైవర్ సహా 16 మంది మరణించారు. 30-40 కిలోల ఆర్డీఎక్స్ వాడినట్లు తెలిసింది. ఈ దాడిలో టిప్పగడ్, దేవ్రీ, పెర్మిలీ, అహేరీ, కేకడి, ఎటపల్లి దళాలు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడి వ్యూహకర్త సంబాల కేశవరావుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

**5. హిడ్మా ఉచ్చులోకి లాగి 2021లో బీజాపూర్ - సుక్మా దాడి**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా- బీజాపూర్ సరిహద్దు ప్రాంతం జోనాగుడ గ్రామ సమీపంలో ఏప్రిల్ 3, 2021లో మావోయిస్టులు భద్రతాబలగాలపై దాడి చేశారు. ఇందులో 22 మంది పోలీసులు మరణించగా 31 మంది గాయపడ్డారు. భద్రతా దళాల చరిత్రలో ఈ దాడి ఘోరమైన దాడిగా పోలీసులు అభివర్ణిస్తారు. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ అడవుల్లో సుక్మా-బీజాపూర్ సరిహద్దు, జోనాగూడ గ్రామ సమీపంలోని జగర్ గుండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాడి జరిగింది. 2021 ఏప్రిల్ 2వ తేదీ రాత్రి సీఆర్పీఎఫ్, కోబ్రా యూనిట్, డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్, 2000 మంది కూంబింగ్‌లో పాల్గొన్నారు. పోలీసుల మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు లీడర్ హిడ్మా సెర్చింగ్ ఆపరేషన్ ఇది. ఇంటలిజెన్స్ సమాచారంతో భద్రతా బలగాలు ఈ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. అయితే భద్రతా బలగాల ఉనికిని ముందాగానే పసిగట్టిన మావోయిస్టులు హిడ్మా సమాచారాన్నే తమ దాడికి ఉపయోగించుకుని విరుచుకుపడ్డారు. దాదాపు 400మంది మావోయిస్టులు 3 వైపుల నుంచి ఈ పోలీసు బలాగలను చుట్టుముట్టాయి. ఎల్ఎంజీ, రాకెట్ లాంచర్లు, ఐఈడీలతో వారిపై ముప్పేట దాడికి దిగారు. నాలుగు గంటలపాటు భీకరంగా పరస్పర దాడులు జరిగాయి. మూడు వైపులా మావోయిస్టులు ఉండటంతో భద్రతా బలగాలు తప్పించుకునే మార్గం లేని పరిస్థితి. ఈ దాడిలో 22 మంది మరణించగా, 31 మందికి గాయాలయ్యాయి. అయితే ఈ దాడి అంతా పక్కా ప్లాన్‌తో హిడ్మా ఇన్‌ఫర్మేషన్‌తో ప్రణాళికా బద్దంగా పోలీసులను ఉచ్చులోకి లాగినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే ఈ దాడిలో 20 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులుచెబుతున్నారు. మరణించినమావోలను, గాయపడిన వారిని నాలుగు ట్రాక్టర్లలో మావోయిస్టులు తీసుకెళ్లినట్లు పోలీసు నివేదికలు చెబుతున్నాయి. ఈ పథకం సూత్రధారి సంబాల కేశవరావేనని పోలీసులు చెబుతున్నారు.




## ఒక్కరోజే ప్రారంభం కానున్న 103 రైల్వే స్టేషన్లు

హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం నాడు దేశవ్యాప్తంగా 103 రైల్వే స్టేషన్ల పునర్నిర్మాణం తర్వాత వాటిని తిరిగి ప్రారంభించనున్నారు. మే 22, 2025న ప్రధాని మోదీ వర్చువల్‌గా జరగనున్న కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా అత్యాధునికంగా తీర్చిదిద్దన రైల్వే స్టేషన్లను ప్రారంభిస్తారు. వీటిలో తెలంగాణ నుంచి కరీంనగర్, వరంగల్, బేగంపేట రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఈ రైల్వే స్టేషన్లన్నీ అమృత భారత్ స్టేషన్ యోజనలో భాగంగా రీడిజైన్ చేసి, అత్యాధునికంగా తీర్చిదిద్దారు. వీటిలో మధ్య రైల్వేకు చెందిన 12 ప్రధాన స్టేషన్లు ఉన్నాయి. వీటిని రూ. 138 కోట్లకు పైగా ఖర్చుతో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఆ రైల్వే స్టేషన్లను రైల్వే శాఖ అభివృద్ధి చేసింది.రైల్వే మంత్రిత్వ శాఖ డిసెంబర్ 2022లో అమృత భారత్ స్టేషన్ యోజన ప్రారంభించించింది. దేశవ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్లను ఆధునిక రవాణా కేంద్రాలుగా మార్చాలనే లక్ష్యంతో పనులు చేపట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 6, 2023, ఫిబ్రవరి 26, 2024 తేదీల్లో రెండు దశల్లో రైల్వే స్టేషన్ల పునరుద్దరణకు చేశారు.

**కరీంనగర్, వరంగల్, బేగంగపేట రైల్వేస్టేషన్లు సైతం**

దక్షిణ మధ్య రైల్వే పీఆర్వో శ్రీధర్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో బేగంపేటతో పాటు కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్లను సైతం 103 రైల్వే స్టేషన్లతో పాటు వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. కరీంనగర్ రైల్వేస్టేషన్‌ను రూ. 25.85 కోట్లు, వరంగల్ రైల్వే స్టేషన్‌ను రూ.25.41 కోట్లు, బేగంపేట రైల్వేస్టేషన్‌ను రూ.26.55 కోట్లతో కేంద్రం అభివృద్ధి చేసింది. విమనాశ్రయాన్ని తలపించేలా రైల్వే స్టేషన్లను కేంద్రం డెవలప్ చేసిందన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు అనుగుణంగా మురుగునీటి శుద్ధి ప్లాంట్ సైతం ఏర్పాటు చేశామన్నారు.అంధులు సైతం ఎవరి సాయం లేకుండా వరంగల్ రైల్వే స్టేషన్లో టెక్టైల్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేసినట్లు సికింద్రాబాద్ డివిజనల్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఐ శ్రీరామమూర్తి తెలిపారు. కరీంనగర్ రైల్వేస్టేషన్లో రెండు లిఫ్టులు, రెండు ఎస్కలేటర్లు, 2 కొత్త ప్లాట్‌ఫాంలు సిద్ధం చేశామని సికింద్రాబాద్ రైల్వే అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ పి శివప్రసాద్ తెలిపారు. కేవలం 15 నెలల్లో మధ్య రైల్వే స్టేషన్లు పునర్నిర్మాణంమధ్య రైల్వే 12 స్టేషన్లను కేవలం 15 నెలల్లో అభివృద్ధి చేశారు. వాటిలో ముంబైలోని చిన్నపోక్లి, పరేల్, వడాలా రోడ్, మాటుంగా రైల్వే స్టేషన్లు కూడా ఉన్నాయి. ఈ స్టేషన్లను ఆధునిక సాంకేతికత, వికలాంగులకు అనుకూలమైన సౌకర్యాలుతో అభివృద్ధి చేశారు.

## హైదారాబాద్‌లో వాన

హైదరాబాద్, మే 21, (వాయిస్ టుడే) : ఉపరితల ఆవర్తనం, అల్పపీడనద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌లోని పలుచోట్ల బుధవారం మధ్యాహ్నం వర్షం మొదలైంది. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, బేగంపేట, అల్వాల్, తిరుమలగిరిలో వర్షం కురుస్తోంది. భారీ వర్ష సూచనతో తెలంగాణలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. రైతులు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మే 22, 23, 24 తేదీల్లోనూ తెలంగాణకు వర్ష సూచన ఉంది. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. మూడు రోజులపాటు పలు జిల్లాల్లో వర్షాలున్నాయి. దాంతో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-5 డిగ్రీలు తక్కువగా నమోదుకానున్నాయి. గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. తెలంగాణలో ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది.

**దిగొస్తున్న పగటి ఉష్ణోగ్రతలు**

ఆదిలాబాద్ జిల్లాలో మాత్రమే గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీలు దాటింది. మిగతా చోట్ల ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతున్నాయి. ఆదిలాబాద్ 41.3 డిగ్రీలు, భద్రాచలం 36 డిగ్రీలు, దుండిగల్ 33.6 డిగ్రీలు, హన్మకొండ 36.5 డిగ్రీలు, హైదరాబాద్ 35.7 డిగ్రీలు, ఖమ్మం 37.4 డిగ్రీలు, మహబూబ్ నగర్ 35 డిగ్రీలు, మెదక్ 34.2 డిగ్రీలు, నల్గొండ 37 డిగ్రీలు, నిజామాబాద్ 39 డిగ్రీలు, రామగుండం 38.6 డిగ్రీలు ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏపీలోనూ గత కొన్ని రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలైన కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు , నెల్లూరు జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రజలను అప్రమత్తం చేసింది



# దేశ సేవకు జీవితాన్ని ధారపోసి భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన దివంగత ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, మే 21(వాయిస్ టుడే) దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసి ఆధునిక భారత్ కు బాటలు వేసిన దార్శనికులు మాజీ ప్రధాని, భారత రత్న శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్ బి కాలనీ లోని రాజీవ్ సర్కిల్ దగ్గర డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశ సేవకు జీవితాన్ని ధారపోసి.. భరతమాత ఒడిలో తుదిశ్వాస వదిలిన రాజీవ్ గాంధీ ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్ధవంతంగా సుస్థిరపాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచారని, రాజకీయాలంటే ఇష్టం లేకపోయినా ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోయే విధంగా శాస్త్ర సాంకేతిక రంగం వృద్ధికి ఊతమిచ్చారని అన్నారు. భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు అని, 21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత, ఐటీ విప్లవం, యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి రాజీవ్ గాంధీ గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి అన్నారు. భారత్ లో సాంకేతిక విప్లవానికి ఆరాద్యుడైన రాజీవ్ గురించి ఎంత చెప్పిన తక్కువే, ఇప్పుడు మనం ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ను అనుసరిస్తున్నామంటే అందుకు నాడు సాంకేతిక రంగానికి రాజీవ్ గాంధీ వేసిన బీజాలే కారణమని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ, గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయాలను కొనసాగిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, సంజీవ్ రావు, మేకల మైకేల్, కొండల్ రెడ్డి, తూము సంతోష్, అరవింద్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణింద్ర, సుధాకర్ రెడ్డి, మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, గంధం ఏసు రాజు, సప్పిడి భాస్కర్, నర్సింహా యాదవ్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, మహిళా అధ్యక్షురాళ్లు పొన్నం రజిత, మారుతీ, భారతమ్మ, జోజమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, బండి సుధా, మధు మోహన్, అనిల్ యాదవ్, పొడుగు అప్పారావు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘనమైన నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

కంటోన్మెంట్: మే 21 (వాయిస్ టుడే ప్రతినిధి) : భారతరత్న భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కంటోన్మెంట్ లోని బాల%శీ% రాయి కమాన్ వద్దఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే దేశ ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు మన భారతదేశం ఇంత సాంకేతికతంగా అభివృద్ధి చెందిందంటే కేవలం రాజీవ్ గాంధీ దూర దృష్టితోనే సాధ్యమైందని అన్నారు దేశంలోని యువత ఓటు హక్కును 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు తగ్గించారని గుర్తు చేశారు జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రతిభావంతులకు నాణ్యమైన విద్య అందించేలా కృషి చేశారన్నారు అలాగే స్థానిక సంస్థల ఎన్నికలను బలోపేతం చేయడానికి 73 మరియు 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు మహిళలకు రాజ్యాంగ హోదా కల్పించడం జరిగిందని గుర్తు చేశారు మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారని వీటితోపాటు ఆర్థిక సంస్కరణలు దేశంలో అల్లకల్లోల పరిస్థితి నెలకొన్నప్పుడు శాంతి స్థాపన కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందించిన సిఎన్ రెడ్డి

జూబ్లీహిల్స్ 21 మే (వాయిస్ టుడే) రహేమాత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుధవారం రోజున రహేమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి 4మంది లబ్ధిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా, స్థానిక కార్పొరేటర్.. ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరైంది. అందజేశారు. వారు మాట్లాడుతూ, ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



## భారత రత్న, దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సంబరాలు..

జూబ్లీహిల్స్ 21 మే( వాయిస్ టుడే): రహమత్ నగర్ కార్పొరేటర్ కార్యలయం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

## ఘనంగా దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులు

### కాంగ్రెస్ పార్టి బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు



కూకట్ పల్లిబీ మే 21(వాయిస్ టుడే) భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆధ్వర్యంలో మూసాపేట్ ఇందిరా గాంధీ విగ్రహం దగ్గర వర్ధంతి కార్యక్రమంనిరవహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి నాయకులు ప్రకాష్ ముదిరాజ్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, కాస నర్సింహా యాదవ్, నర్సింహ చారీ, మైసయ్య, తూము సచిన్, జోజమ్మ, భారతమ్మ, కర్రేమ్మ, తదితరులు హాజరుయ్యారు ఈ సందర్భంగా తూము వేణు మాట్లాడుతు మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ మే 21, 1991న తమిళనాడు లోని శ్రీపెరంబుదూర్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తున్న సమయంలో ఎల్టీటీఈ బాంబు పేలుడులో ఆయన హత్యకు గురయ్యారని రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో భారతదేశ సాంకేతిక పురోగతి, విద్య మరియు కమ్యూనికేషన్ రంగాలకు చేసిన గణనీయమైన కృషి వల్ల దేశ%శీ% నేడు డిజిటల్ యుగ%శీ% కీలక పాత్ర పోషిస్త%శీ%దని అన్నారు.



## దేశానికి గాంధీ కుటుంబమే మాత్రమే రక్ష

### కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ

కూకట్ పల్లి, మే 21(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు పర్యవేక్షణలో రాజీవ్ సర్కిల్ (నెక్సస్ మాల్) వద్ద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని ఘనంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కరుణాకర్ నాయుడు, మేకల మైకల్, ఓబీసీ సెల్ తూము సంతోష్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, వి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రంజిత, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ మారుతి, కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, గండం రాజు, అరవింద్ రెడ్డి, రాజేష్ గౌడ్, అప్పారావు, డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, నియోజకవర్గ నాయకులు, నాయకురాలు భారీ సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.



## రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి

జూబ్లీహిల్స్ 21 మే( వాయిస్ టుడే): బోరబండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి 34వ వర్ధంతి సందర్భంగా సైట్ -2 లోని బోరబండ కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి, పులతొ నివాళులర్పించిన కార్పొరేటర్ బోరబండ & మజి డిప్యూటి మెయర్, GHMC బాబా ఫసియుద్దీన్ గారి సతిమని హబీబా సుల్తాన. ఈ కార్యక్రమంలో చెట్టి దేవెందర్ సంతోశ్, ఖలీల్, మున్న, కృష్ణ, రషీద్, వెంకట లక్ష్మి, జరీనా, అన్సర్ హిదయత్, కవిత, షన్ను, రవి టాగోర్, పాల్గొన్నారు.



## డ్రైనేజీ సమస్యను పరిష్కరించి... మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టండి

### – ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– డ్రైనేజీ సమస్యను పరిష్కరించి మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ సహచర కార్పొరేటర్లతో కలిసి,వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి ని కోరారు. ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని,అదేవిధంగా నియోజకవర్గంలో మంచినీటి సమస్య రాకుండా కావాల్సిన ముందస్తు చర్యలను సైతం చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని కోరారు. పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గం లోని కార్పొరేటర్ లు, చెర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు బొంతుశ్రీదేవి,స్వర్ణరాజ్ శివమణి కలిసి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి ని కలిసి నియోజకవర్గంలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను వివరించారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్, కాప్రా సర్కిళ్ల పరిధిలోని కాలనీలలో డ్రైనేజీ సమస్య ఇటీవల తీవ్రమైనదని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు డ్రైన్లను క్లీన్ చేయాలని కోరారు. సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ బి నగర్ ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు మధుయాష్కి,వజ్రేష్ యాదవ్ ,జి హెచ్ ఎం సి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

### ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు ,ఎస్ .సి .సెల్ ,బి సి సెల్ నాయకులు యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీ దీప్తికి గణితంలో పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని వెంకట లక్ష్మీ దీప్తి వి. డాక్టరేట్ కు అర్హత సాధించారు. నానోఫ్లూయిడ్ ప్రవాహ సమస్యల గణిత నమూనా, విశ్లేషణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఆమె చేసిన పరిశోధన అనువర్తిత గణితం, ద్రవ డైనమిక్స్ రంగానికి గణనీయమైన సహకారాన్ని సూచిస్తోంది. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస రాజు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. 4వ–ఆర్డర్ రంజ్–కుట్టా పద్ధతి, షూటింగ్ టెక్నిక్ తో మ్యాట్ ల్యాబ్, మాథమెటికాలోని సిమ్యులేషన్ల ద్వారా ఆమె కనుగొన్న విషయాలు, ఇంజనీరింగ్, పారిశ్రామిక ప్రక్రియలలో వినియోగించేందుకు గాను విలువైన అంతర్దృష్టులను అందిస్తాయన్నారు. ఈ పరిశోధనలో భాగంగా, ఆమె ఆరు పరిశోధనా పత్రాలను ప్రముఖ జర్నల్లలో ప్రచురించినట్టు తెలియజేశారు. డాక్టర్ లక్ష్మీ దీప్తి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ లక్ష్మీదీప్తి సాధించిన విజయం, అధిక–ప్రభావ పరిశోధనలను ప్రోత్సహించడంలో, సైన్స్, ఆవిష్కరణలలో భవిష్యత్తు నాయకులను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

## భారత్‌లో సాంకేతిక విప్లవానికి నాంది రాజీవ్ గాంధీ

**ఆ మహనీయుడి సేవలు మరువలేనివి: నీలం మధు ముదిరాజ్...**

**చిట్కుల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి ....**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: దేశానికి సాంకేతికతను తీసుకుని వచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను నిలిపింది రాజీవ్ గాంధీనేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిన ఘనత మహనీయుడు రాజీవ్ గాంధీ సొంతమన్నారు.



# గిరిజన సంక్షేమ శాఖ హాస్టళ్ళ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

**మరిన్ని గిరిజన హాస్టల్ లు మంజూరు చేయాలి...**

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య...**

సికింద్రాబాద్, మే 21 (వాయిస్ టుడే ప్రతినిది): ఒక సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ల బిల్లులు వెంటనే మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల ఎస్సీ/ బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో పెండింగ్ మెసె బిల్లులు మంజూరు చేశారనీ, కానీ ఎస్టీ హాస్టల్లో మెస్ బిల్లులు తిరస్కరించడం జరిగిందన్నారు. పెండింగ్ లో పెడితే ఇంకొక నెల రోజులైనా మంజూరవుతాయనే నమ్మకం ఉంటుంది కానీ బిల్లులు టోకెన్లు తిరస్కరిస్తే ఇంకో సంవత్సరం వరకు మంజూరయ్యే అవకాశం లేదనీ, దీని మూలంగా హాస్టల్స్ నిర్వహించే అవకాశం లేక హాస్టళ్ళు మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. గిరిజన విద్యార్థిల చదువు ఆగిపోతుందనీ, బుధవారం రోజు



గిరిజన విద్యార్థులు బి.సి భవన్ కు వచ్చి హాస్టళ్ళు మూసివేయకుండా చూడాలని కృష్ణయ్యకు విజ్ఞప్తి చేశారు.

**గిరిజన అమ్మాయిలకు మరో 10 హాస్టల్ మంజూరు చేయాలి....**

ఇంజనీరింగ్, డిగ్రీ, పి.జి కోర్సులకు గ్రేటర్ హైదరాబాద్ పరిది లో చాలా డిమాండ్ ఉందని, ఈ కోర్సులు చదవాలనుకున్న గిరిజన అమ్మాయిలకు హాస్టళ్ళలలో సీట్లు దొరకక చదువు మానుకుంటున్నారనీ, గిరిజన అమ్మాయిలను ఉన్నత చదువులు చదవడానికి పోత్సహించవల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని, వీరిని ఉన్నత చదువులు చదవడానికి నగరం లో మరో 10 బాలుర, 10 బాలికల హాస్టళ్ళు మంజూరు చేయాలని కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## మనికేశ్వరి నగర్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

సికింద్రాబాద్, మే 21 (వాయిస్ టుడే ప్రతినిధి): దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి ని మానికేశ్వరినగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాదు నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి అధ్యక్షులు శోభన్ రెడ్డి లు హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తుకు మార్గదర్శకత్వాన్ని చూపించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని, ఆయన తీసుకొచ్చిన ఐటి విప్లవం, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలపరచడం, యువత సాధికారత, సాంకేతికత పై దృష్టి సారించడం వంటి ప్రగతిశీల దృక్పథం, నేటి భారత ఆర్థిక, సాంకేతిక రంగాలను మేల్కొలిపే ప్రేరణగా నిలిచాయని చెప్పారు. టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ధైర్యసాహసాలు, యువతపై నమ్మకం ఆయనను సమకాలీన నాయకులలో ప్రత్యేకంగా నిలబెట్టాయన్నారు. ఆయన సేవలు యువతకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా విభాగం నేతలు, యువజన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆదివాసీల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లంఘిస్తున్నాయి

**కూంబింగ్ ఆపరేషన్ ఆపి శాంతి చర్చలకు పిలుపునివ్వాలి...**

**తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు....**

సికింద్రాబాద్, మే 21 (వాయిస్ టుడే ప్రతినిధి): భారత రాజ్యాంగం తో పాటు ఐక్యరాజ్యసమితి లో పొందుపరిచిన ఆదివాసి చట్టాలను, హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లంఘిస్తూ వేలాది మంది ఆదివాసి బిడ్డలను పొట్టన పెట్టుకుంటున్నారని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లోకిని రాజు మాట్లాడుతూ.. మధ్య భారత దేశంలోనీ ఆదివాసులపై జరుగుతున్న దాడులను, మారణ హోమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆపి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మావోయిస్టుల దమనకాండ పేరు పై గత కొన్ని శతాబ్దాలుగా దేశవ్యాప్తంగా వేల సంఖ్యలో ఆదివాసి బిడ్డల్ని అంతమొందిస్తున్నారని, తద్వారా ఆదివాసి గిరిజన జనాభా తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తపరిచారు. భారత దేశంలో ఆపరేషన్ పేరుతో మావోయిస్టులను ఇప్పటికే వందలాది మంది ఆదివాసీలను ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన 21 ఆర్టికల్ ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కూంబింగ్ ఆపరేషన్ ఆపివేసి శాంతియుత చర్చలకు పిలుపునివ్వలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతాడి రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె%శీ%సారం, నాగులు రాష్ట్ర సలహాదారులు మాదిగని ఎల్లయ్య కూతాడి సురేష్, కూతాడి యాదగిరి, ఓని సదానందం, దుగ్యాల బాపు, ఉంద్రాతి రవి, మాదిగని నరేష్, మాది గాని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 25 న జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఈ నెల 25 న జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం భువనగిరి పట్టణంలోని పరీక్ష జరగబోయే వెన్నెల కాలేజీలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా , పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. కలెక్టర్ వెంట భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి, కలెక్టరేట్ ఏ. ఓ. జగన్మోహన్ ప్రసాద్, సంబంధిత అధికారులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి విద్యార్థులకు లౌడ్ రీడ్ ద్వారా పాఠాలు నేర్పించాలి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళ హై స్కూల్లో జరుగుతున్న టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి టీచర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు. పేద విద్యార్థులకు మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు .టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు. తర తరాల తల రాతలు మార్చేది చదువు ఒక్కటే అని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ ద్వారా టీచర్లు పాఠాలు చెప్పి ఒకటికి రెండుసార్లు వ్రాయించాలన్నారు. విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా టీచర్లు చర్య తీసుకోవాలన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలవాలని కలెక్టర్ కోరారు.

## నరసింహుని సన్నిధిలో కల్వకుంట్ల హిమాన్షు



వాయిస్ టుడే/యాదగిగుట్ట : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనువడు కల్వకుంట్ల హిమాన్షు మంగళవారం ఉదయం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారిని దర్శించుకున్నారు. హిమాన్షు తన స్నేహితులతో కలిసి యాదాద్రి ఆలయానికి చేరుకున్నారు. దర్శనం అనంతరం కల్వకుంట్ల హిమాన్షుకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వీధుల్లో హిమాన్షు కలియ తిరిగారు. ఆలయ ప్రాముఖ్యత గురించి తన స్నేహితులకు వివరించారు. హిమాన్షు రాక తో ఆ పార్టీ శ్రేణులు కూడా కొండ పైకి తరలి వచ్చారు. ఆయన వెంట మాజీ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్, పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాం రెడ్డి తోటకూరి అనురాధ, గుణగంటి బాబురావు,ముక్కర్ల సతీష్ యాదవ్ దావూద్,పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**హిమాన్షు కు సన్మానం:** యాదగిరి గుట్ట నరసింహుని దర్శనం కు వచ్చిన కల్వకుంట్ల హిమాన్షు ను బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.

## అంతర్జాతీయ "టీ' దినోత్సవం సందర్భంగా శీర్షిక

అందరి ప్రియనేస్తం టీ"(తేనీరు)
ప్రాంతాలకు అతీతంగా...
కొత్తవారిని పరిచయం చేసే
మన ఆప్తమిత్రుడు టీ..!

మస్తిష్కంలోని సమస్యలతో సతమతమౌతుంటే
అమ్మ చేతి స్పర్శలా మనసుకు
ఉపశమనం కల్పించే
మన ఆప్తమిత్రుడు టీ ..!

ప్రతి విద్యార్థి కనురెప్పలపై దాడిచేస్తున్న నిద్దురను
తరిమేస్తూ చదువుల్లో సహకరించు
మన నేస్తం టీ ..!

దేశ సరిహద్దుల్లో మంచుకొండల్లో పహారా కాస్తున్న
సైనికులకు ఆపద్బాంధవుడులా నేనున్నా నంటూ
వెచ్చగా గొంతులోకిజారిపోతూ...
నూతనోత్తేజం అందించు మన ఆప్తమిత్రుడు టీ ..!


అమీరు గరీబు అనే తారతమ్యం లేక అందరినీ
ఉషోదయ వేళ పలుకరిస్తూ ..జోష్ నింపే
మన అమృత నేస్తం టీ ..!

పున్నమి వెన్నెల రేయిలో సన్నగా వీచే చల్లగాలిలో
మదిలో మరుగున పడిన జ్ఞాపకాల మమతలను
గుర్తుకు తెచ్చే మన ఆప్తమిత్రుడు టీ ..!

మనం ముద్దుగా పిలుచుకునే"టీ"(తేనీరు)..
మనందరికీప్రియనేస్తం. మీకు ప్రశాంతమైన
మరియు రుచికరమైన అంతర్జాతీయ టీ దినోత్సవ మే
21 శుభాకాంక్షలతో...



రచన.....
**శ్రీమతి మంజుల పత్తిపాటి**
(కవయిత్రి)
మాజీ డైరెక్టర్,
ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ



## యాదగిరి గుట్ట తహశీల్దార్‌గా గణేష్ నాయక్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరి గుట్ట నూతన తహశీల్దార్ గా మంగళవారం గణేష్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. 2018 లో ఆయన గుట్ట తహశీల్దార్ గా పని చేశారు. ఆ తరువాత ఆలేరు మోటకొండూర్ తహశీల్దార్ గా కూడా పనిచేశారు గత సార్వత్రిక ఎన్నికల సమయంలో బదిలీపై వికారాబాద్ లో విధులు నిర్వహిస్తు ప్రస్తుతం బదిలీ పై యాదగిరిగుట్టకు వచ్చారు.

## యాసిడ్‌తో నోరు కడగాల్సి వస్తుంది జాగ్రత్త కేటీఆర్

### - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నల్లగొండ లో మాట్లాడిన మాటలు చూస్తుంటే ప్రజలు ముక్కుమీద వేలు వేసుకునేలా ఉన్నాయని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్లో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మరొకసారి ఎమ్మెల్యే లు,మంత్రుల గురించి మాట్లాడితే కేటీఆర్ నోరును యాసిడ్ పోసి కడుగుతామన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత మదం తో కేటీఆర్ పిచ్చి ఎక్కి మాట్లాడుతున్నారు. తెలంగాణ లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వైపు సంక్షేమం, ఓ వైపు అభివృద్ధి చేస్తుంటే నల్గొండ కు వచ్చి అవాకులు చెవాకులు మాట్లాడుతూన్న కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవలన్నారు. నల్లగొండ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకట రెడ్డి గారి గురించి,ఎమ్మెల్యేల గురించి నోరు జారీ మాట్లాడుతున్నారని గుర్తుచేశారు.

తెలంగాణలో ప్రాజెక్టుల పై తాగు,సాగు నీటి పై సమీక్ష సమావేశలతో ప్రాజెక్టులను,కాల్వలను ముందుకు తీసుకొని పోతుంటే మంత్రుల గురించి మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందన్నారు. మీ పది ఏళ్ల పాలన లో ఎక్కడ అభివృద్ధి కాలేదన్నారు.

మీ పది ఏళ్ల పాలనలో మీ నాయనా, మీ బావ, చెల్లె



దోపిడీకి తెలంగాణ నష్టానికి గురైందన్నారు. నల్గొండ జిల్లా మంత్రులు,ఎమ్మెల్యే ల గురించి మాట్లాడే నౌతిక విలువలు మీకు లేవన్నారు. నల్లగొండ జిల్లా అన్నం పెట్టే జిల్లాగా మారింది దాన్ని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీరు చేసిన అప్పులు తీర్చుకుంటు రేవంత్ రెడ్డి అన్నిటినీ సరిదిద్దుకుంటూ పాలనా అందిస్తున్నారని అన్నారు. మీవి కమిషన్ దందా,కాళేశ్వరం దందా,లిక్కర్ దందా ,మిషన్ భగీరథ స్కామ్ ,గోర్ల,బర్ల స్కామ్, అన్ని స్కాములను గుర్తు చేసి వెయ్యి ఎలుకలు తీన్న పిల్లి తీర్థ యాత్రలు పోయినట్టు కేటీఆర్ మాటలు ఉన్నాయన్నారు. మరొకసారి ఎమ్మెల్యే లు,మంత్రుల గురించి మాట్లాడితే కేటీఆర్ నోరును యాసిడ్ పోసి కడుగుతామని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.

# ఝాన్సీరెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

**అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడ్డ ఎర్రబెల్లి**

**అవినీతిచిట్టా విప్పుతాం..జైలుకు పంపుతాం**



తొర్రూరు, మే 21 వాయిస్ టుడే : నిస్వార్థంగా ప్రజాసేవ కోసం పాలకుర్తికి వచ్చిన ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు, బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. ఝాన్సీ రెడ్డి పై టిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ తో కలిసి వారు మాట్లాడారు.

ఎర్రబెల్లి రాజకీయ ప్రస్థానం మొత్తం డాక్టర్ రాజేందర్ రెడ్డి,ఝాన్సీ రెడ్డి దంపతుల సహకారంతోనే కొనసాగిందని,ఆయన బరిలో ఉన్న ప్రతి ఎన్నికల్లో వారు ఆర్థిక సహాయం చేసిన మాట విస్మరించరానిదన్నారు.ఝాన్సీ రెడ్డి దంపతుల సహాయం పొంది వారిపైనే విషం చిమ్మడం సిగ్గుచేటన్నారు.డబ్బులు తీసుకున్నది నిజం కాదని దయాకర్ రావు నిరూపించగలడా అని ప్రశ్నించారు.సహాయం పొందినప్పుడు గుర్తుకురాని పౌరసత్వ విషయం ఇప్పుడు ఎందుకు లేవనెత్తుతున్నాడని ప్రశ్నించారు.పాలకుర్తి అభివృద్ధి ధ్యేయంగా చర్లపాలెం కోడలుగా ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి అడుగు పెట్టారని,నిస్వార్థంగా సేవ చేస్తున్నారని తెలిపారు. పౌరసత్వాన్ని అడ్డుకున్న వారసత్వాన్ని ముందుకు తెచ్చి ఎర్రబెల్లికి ఓటమి రుచి చూపించారని తెలిపారు. నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తున్న ఝాన్సీ రెడ్డికి, అవినీతి సామ్రాట్ దయాకర్ రావుకు స్పష్టమైన తేడా ఉందన్నారు.

రాజకీయాల్లోకి రాకముందు ఆయన ఆస్తులు, ఇప్పుడున్న ఆస్తులు ఎంతో ప్రజలకు తెలుసునని, గుర్తురు గ్రామంలో 100 ఎకరాలు ఏ కష్టార్జితంతో సంపాదించావని దుయ్యబట్టారు. మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరుతో అవినీతికి తెరతీశాడని,కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో శ్రీనిధి సంస్థ నుంచి కోట్లు దండుకున్నాడని విమర్శించారు. 15 ఏళ్లుగా దయాకర్ రావు చేసిన అభివృద్ధిపై ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎర్రబెల్లి అవినీతి బాగోతం బయటపెట్టి జైలుకు పంపించే వరకు ఊరుకునేది లేదన్నారు.

ఆయన నాయకత్వంలో ఎవరు ఎదగవద్దని, సామాన్య కార్యకర్తలను తొక్కిపడేశాడని ఆరోపించారు.ఎర్రబెల్లి ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకులు ఝాన్సీ రెడ్డి పై కారు కూతలు కూస్తున్నారని, ఆమె గురించి విమర్శించే అర్హత వారికి లేదన్నారు. అడ్డగోలుగా ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ రాయపర్తి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,మాజీ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్, గుండాల నర్సయ్య, మెరుగు మల్లేశం గౌడ్, వెన్నెం సోమిరెడ్డి, అలువాల సోమయ్య, గూడెల్లి రామచంద్రయ్య, సహదేవ్, యనమల శ్రీనివాస్, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, దొంగరి రేవతి, వెలుగు మహేశ్వరి, ఉపేంద్ర, రాణి, అనిత, రమేష్, మేఘ్యా నాయక్, గోపి నాయక్,గిరిధర్, అభిరామ్, పరశురాములు,నడిగడ్డ మధు, ప్రవీణ్ నాయక్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, ఇతర అంశాలపై శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, అభివృద్ధి పనుల పురోగతిని గురించి సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో కొనసాగుతున్న తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. దాదాపుగా అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ కనెక్షన్ల ఇవ్వడం పూర్తికావచ్చింది అని పేర్కొన్నారు. అదేవిధంగా వరద నష్ట ప్రభావంతో 27 అంగన్వాడీ కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి 24 అంగన్వాడీ కేంద్రాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయంతి, సిపిఓ సత్యనారాయణరెడ్డి, పిఆర్ఈఈ ఆత్మ రావ్, ఈ ఈ నరేందర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలి..**

మహిళా సంఘాల మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని కలెక్టర్ ప్రావీణ్య కోరారు. మహిళా సంఘాల సమావేశంలో మహిళలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తి ద్వారా రోజుకు ఎనిమిది గంటలు పని దినములలో 24 పాఠశాలలకు చెందిన యూనిఫాంలు తయారుచేయడాన్ని అభినందించారు. పాఠశాలలు తెరిచేనాటికి యూనిఫామ్‌లు తయారు చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళలను గ్రూపుల వారిగా ఏర్పడి సమైక్యంగా ఏ పని చేపట్టినప్పటికీ విజయం సాధించడం తధ్యమని ఆమె అన్నారు. యూనిఫామ్ తయారు చేయడంలో మరింత వేగం పెంచి సకాలంలో దుస్తులు అందించే విధంగా మహిళలు కృషి చేయాలని ఆమె తెలిపారు. అనంతరం స్వర్ణ భారతి మండల సమైక్య కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఇక్కడ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశం కల్పించేలా సంబంధిత కంపెనీలతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని కంపెనీలో అవకాశం రాని మహిళలు నిరుత్సాహ పడవద్దు మండల సమైక్య సంఘాల ద్వారా మహిళలు స్వయం శక్తితో ఉపాధి పొందవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ మేన శ్రీను, డిప్యూటీ తహసిల్దార్ భాస్కర మూర్తి, ఎంపిఓ విమల, ఏపిఎం లలిత, మహిళా సమాఖ్యలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**– ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్.**

హుజురాబాద్ మే 21 (వాయిస్ టుడే): దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపో క్రాస్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ప్రణవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని,ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు.దేశంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,హుజురాబాద్ టౌన్,మండల అధ్యక్షులు తిరుపతి,కిరణ్,హుజురాబాద్ టౌన్,మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ,పుష్పలత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి, డైరెక్టర్లు, హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్, డైరెక్టర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్,చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## గ్రామ గ్రామాన తూడి లచ్చన్న సేవలు-తడగొండ పోచమ్మ ఆలయానికి విరాళం.

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 21

గ్రామ గ్రామాన తుడి లచ్చన్న సేవలు కొనసాగుతున్నాయి. ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే ఆర్థిక సహాయం చేస్తున్నారు. అతని సేవలు చూసి గ్రామ గ్రామాన యువకులు అభిమానులుగా మారుతున్నారు. బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని పోచమ్మ ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా టిఎల్ యువసేన అధ్యక్షులు తూడి లచ్చన్న 10000 పదివేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తడగొండ గ్రామస్తులు టిఎల్ యువసేన అధ్యక్షులు తూడి లచ్చన్న కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీర్వచనాలు ఎల్లవేళలా ఉండాలని గ్రామస్థులు కోరుకున్నారు

# తస్మాత్ జాగ్రత్త!

**మళ్లీ చైన్ స్నాచర్స్ వచ్చేశారు**

వరంగల్ (వాయిస్ టుడే) మే 21: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చైన్ స్నాచర్లు విచ్చలవిడిగా మోటారు సైకిళ్లపై వీధుల్లో సంచరిస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారు.ఈ నేపథ్యంలో వరంగల్ నగరంలోని మహిళా మణులు ఎవరికివారు తగు జాగ్రత్తలు తీసుకొని తమని తాము రక్షించుకోవాలి.ఎవరో వస్తారు ఏదో చేస్తారని భావనను వదిలి పెట్టండి. ఇక అసలు విషయానికి వస్తే మంగళవారం సాయంత్రం నందిహిల్స్ కాలనీలో పద్మశాలి సంఘం నాయకులు వన్నాల భాస్కర్ సతీమణి వన్నాల సరస్వతీ వాకింగ్ వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా వరంగల్ జిల్లా క్రెడాయ్ అధ్యక్షులు ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి భవంతి ఎదుట ఇద్దరు యువకులు చైన్ స్నాచింగ్ చేయడానికి విఫలయత్నం చేశారు.చైన్ స్నాచర్లు ద్విచక్రవాహనంపై వేగంగా వెళ్ళుతూ పుస్తెలతాడు కాజేయడానికి ప్రయత్నించారు.అయితే చైన్ స్నాచర్లకు పుస్తెలతాడు చేతికి అందకపోవడంతో ఆమె మెడపై ఉన్న చున్నీ కింద పడింది. ఈ చైన్ స్నాచర్ల భాగోతం క్రెడాయ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి ఇంటి ముందు సీసీటీవీ లో నమోదు అయ్యింది.ఆ ఫుటేజ్ మీ ముందు ఉంచుతున్నాం.వరంగల్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నారు.చైన్ స్నాచర్ల బెడద కు మహిళా మణులు బెంబేలెత్తుతున్నారు.సనాతన ధర్మం ప్రకారం పుస్తెల తాడు కు ఉన్న విలువ మామూలుది కాదు.మహిళ మణులకు పుస్తెల తాడు తెగిపోతే అశుభం అని, భర్త చనిపోయిన కింద లెక్కగా చూస్తారు. అలాంటి పుస్తెల తాడులను




దొంగిలిస్తున్న దొంగలపై హత్య నేరం కింద అరెస్టు చేయాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.తమ ముత్తైదువల తనాన్ని ప్రతిబింబించే పుస్తెల తాడు అపహరణకు పాల్పడిన దొంగలపై అధికారులు కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు.ఇది ఇలా ఉండగా వరంగల్ ట్రైసిలో పోలీసులు గస్తీ తిరగడం ఎప్పుడో మానేశారని. ఫలితంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,యువత మద్యరాత్రి వరకు రోడ్లపై విచ్చలవిడిగా తిరగడం వంటి సంఘటనలతో అనేక నేరాలకు పరిస్థితులు దారితీస్తాయని గతంలో అనేక సందర్భాల్లో రుజువు అయ్యాయి. అయినా పోలీసులు ప్రజల రక్షణకు సమయం కేటాయించకుండా ఇతర ఆధాయాల కోసం దృష్టి సారిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు దృష్టి పెట్టి ప్రతి గల్లీలో గస్తికాయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ను ప్రజలు ఈ చైన్ స్నాచర్ల నుండి కాపాడాలని కోరుకుంటున్నారు



## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి**

తొర్రూరు, మే 21 వాయిస్ టుడే : దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతిక విప్లవ నిర్మాత అని, ఐటీ రంగ వృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. దేశానికి సుస్థిర పాలన అందించి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు.గ్రామీణ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆయన దురదృష్టం అమలు చేసిన పథకాలు ఈరోజు దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గ్రామపంచాయతీ వ్యవస్థను బలపరిచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉషా మహిళా మండల అధ్యక్షురాలు బూరుగుల ప్రశాంతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి కంచర్ల వెంకట చారి,నాయకులు మంగళపల్లి రామచంద్రయ్య జీనుగా సురేందర్ రెడ్డి, మేకల కుమార్, గుండాల నర్సయ్య,నర్మాటి గజానంద్, మెరుగు మల్లేశం గౌడ్, ముద్దం మహబూబ్ రెడ్డి,దొంగరి రేవతి,శీలం హరిత,వెలుగు మహేశ్వరి, తాటికాయల రాణి, అనిత, బోలగాని స్వర్ణ,గిరిధర్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.





## టీజేఎఫ్ రజతోత్సవ సభను జయప్రదం చేద్దాం

**జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలి**

కాజీపేట, వాయిస్ టుడే: తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ సార్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం(టిజేఎఫ్) రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( %ఎ%143) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మస్కపురి సుధాకర్, అర్షం రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం(టిజేఎఫ్) ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం కాజీపేట మీడియా పాయింట్ లో కాజీపేట విలేకరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్, రాజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు.

తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హన్మకొండ జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బత్తిని రాజేందర్, అలువాల నరేందర్, కటుకూరి రవి కుమార్, కొలిపాక కుమారస్వామి, ఆదర్శ్, బొక్క వెంకట్ స్వామి, బుర్ర శ్రీనివాస్, కటుకూరి కిశోర్, శ్రీహరి, శ్యామ్, షకీర్, తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలి

**జూన్ 2 నాటికి లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలి**

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: రాజీవ్ యువవికాస పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, మండల అభివృద్ధి అధికారుల తో రాజీవ్ యువ వికాసం, ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయాలని.. క్యాటగిరి వైజ్ గా, రిజర్వేషన్ నిష్పత్తిని అనుసరించి జూన్ 24 వరకు మండల స్థాయి కమిటీలతో ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి జిల్లా స్థాయికి లబ్ధిదారులు జాబితాను అందించాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో 10565 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 50 వేల లోపు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలచే ఎంపిక పూర్తి చేసి మే 24 వరకు తుది జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ ఉన్న దరఖాస్తులు, అర్హులైన జాబితాను కూడా పూర్తిచేసి జూన్ రెండు నాటికి లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. ఇందుకు గాను పూర్తిస్థాయిలో అధికారులు లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో గ్రేటర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్డిఓ మేన శ్రీను, పిడి హౌసింగ్ రవీందర్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, ఎల్డిఎం శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి పాటించండి - సుస్థిర ఆదాయాన్ని పొందండి



## తీర్మానాలు చేయకుండా చెరువును దళారికి అప్పగించే హక్కు అధ్యక్షుడికి ఎవరిచ్చారు?

**సంఘంలో సమావేశం నిర్వహించి వాటాదనం పంపిణీ చేయాలి.**

**దళారి కాంట్రాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్.**

**విలేకరుల సమావేశంలో ఇందుర్తి మత్స్యకారులు.**

చిగురుమామిడి (వాయిస్ టుడే): మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇందుర్తి సంగోజీపేట చెరువును దళారికి అప్పగించిన సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనుతోపాటు అందులో భాగస్వామ్యం అయిన డైరెక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆ సంఘం మాజీ అధ్యక్షులు గౌరవేణి కనకయ్యతోపాటు పలువురు అధికారులను కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ముందు పలువురు మత్స్యకారులు విలేకరులతో మాట్లాడుతూ గంగపుత్రులు, ముదిరాజులు 400 మంది సభ్యత్వం పొంది ఐక్యమత్యంతో కలిసి సంఘం అభివృద్ధి కోసం పని చేస్తున్నామన్నారు. గత సంవత్సరం 16నెలల క్రితం గట్టు శ్రీనివాస్ అనే వ్యక్తి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత సంగోజీపేట చెరువు, ఊర చెరువులోని చేపల విక్రయించగా 6నుంచి 8లక్షల రూపాయలు వచ్చాయన్నారు. ఈ ఆదాయంలో సంఘం యొక్క ఖర్చులు పోను మిగులు డబ్బులను సంఘ సభ్యులకు వాటాదనం ఇవ్వకుండా మరల జనరల్ బాడీ సమావేశాలు పెట్టకుండా ఈనెల 18న ఆదివారం సంగోజుపేట చెరువును వేలంపాట ద్వారా దళారులకు అప్పగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేలంపాటకు సంబంధించి కేవలం 20 మంది సభ్యులతో మాత్రమే సంతకాలు పెట్టించి వేలంపాట వేశారన్నారు. సంఘంలో నాలుగు వందల మంది సభ్యులు ఉండగా జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా తీర్మానం చేయకుండా అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్ కు చెరువును దళారికి అప్పచెప్పే అధికారం ఎక్కడ ఉందని వారు ప్రశ్నించారు. సంఘంలో ఉండే మత్స్యకారులు చాపలు పట్టుకొని అమ్ముకొని జీవనోపాధి పొందే విధంగా ఉండాలే తప్ప, మత్స్యకారులకు తెలియకుండా దళారులకు ఏ విధంగా చెరువును విక్రయిస్తారని మండిపడ్డారు. ఇప్పటికైనా జనరల్ బాడీ మీటింగ్ పెట్టి సంఘంలో ఉండే ఆదాయం, ఖర్చు సంఘ సభ్యులకు తెలియపరిచి మత్స్యకారులు చేపలు పట్టుకునే విధంగా తీర్మానం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దళారికి ఇచ్చిన సంగోజీపేట చెరువు వేలంపాటను రద్దు చేయాలని సభ్యులు కోరుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘము డైరెక్టర్ కన్నం కనకయ్య, సభ్యులు బొల్లి వెంకట నర్సు, గౌరవేని తిరుపతి, గౌరవేనీ లింగమూర్తి, పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.



## హిందూ ఏక్తా యాత్రలో హిందూ ఐక్యతను చాటుదాం

**పార్టీలకు అతీతంగా హిందువులను సంఘటితం చేయడమే యాత్ర లక్ష్యం.**

**ఏక్తాయాత్ర బీజేపీ మండల ఇంచార్జి ఖమ్మం వేంకటేశం.**

**ఆంజనేయ స్వామి ఆలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు**

చిగురుమామిడి (వాయిస్ టుడే): రాజకీయాలకు అతీతంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా, ఈనెల 22న గురువారం కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రలో హిందువులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపీ ఏక్తాయాత్ర మండల ఇంచార్జి ఖమ్మం వెంకటేశం, బిజెపి పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్ కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని స్వయంభు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హిందూ ఏక్తా యాత్ర విజయవంతం కావాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హిందూ ఏక్తా యాత్రకు మండలంలోని ప్రతి గ్రామం నుండి 3గంటలకు బస్సులు ఏర్పాటు చేశామని అందులో హిందూ బంధువులు ప్రతిఒక్కరు తరలివచ్చి సత్తా చాటాలన్నారు. మండలం నుండి దాదాపు రెండు వేల మందికి తగ్గకుండా స్వచ్ఛందంగా తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి నర్సయ్య గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, తాజా మాజీ ఉపసర్పంచ్ లు బుదార్తి మహేందర్, జంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, కంది శంకర్, భీమరా లక్ష్మణ్, గర్ధాస్ సతీష్, బుర్ర శ్రీనివాస్, నక్క రాజేందర్, గొల్లపల్లి సధాచారి, గూళ్ళ రాజు, తులాయిల వెంకటేష్, గోలి ప్రతినవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**ఎంఇఓ శ్రావణ్ కుమార్**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 21: ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 21.5.2025 నుండి 25.5.2025 వరకు (05) రోజులు తెలుగు, ఇంగ్లీష్,మ్యాథ్స్, ఏవీఎస్ లపై శిక్షణ తరగతులు నడుస్తాయని ఎంఇఓ ఎన్. శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇట్టి శిక్షణ తరగతులు సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో చదివే విద్యార్థులలో వారి తల్లిదండ్రుల్లో బడి పట్ల విశ్వాసం పెంచి విద్యార్థుల సంఖ్య పెంచాలని విద్యార్థులను ఆకట్టుకునేలా వారిలో ఆశక్తి పెంచేలా బోధన సాగాలని, అత్యాధునిక సాంకేతిక ను జోడించి బోధించాలని , నాణ్యమైన విద్యాబోధన నైపుణ్యం ఉన్న టీచర్స్ ప్రభుత్వ బడులలో ఉన్నారని తెలిపారు. ఇట్టి శిక్షణకు మండల రిసోర్స్ పర్సన్స్ లు ఎన్. కనుకయ్య, బి. చంద్ర శేఖర్, వి. జగన్ మోహన్, పి. రవికుమార్, హెచ్. సురేంద్రస్వామి, బి. కుమారస్వామి, బి. శ్రీనివాస్, బి. నరేంధర్ టెక్నికల్ పర్సన్ ఎస్. చంద్రమౌళి పాల్గొనడం జరిగింది. ఇట్టి శిక్షణకు మండలం లోని అన్ని ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది. ఇట్టి శిక్షణ తరగతులను జిల్లా రిసోర్స్ పర్సన్స్ లు కే.శ్రీనివాస్, ఆర్. స్వరాజ్య లక్మి లు సందర్శించి మాట్లాడడం జరిగింది.



**రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో**

**జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మే 21 : రైతులకు మేలైన సాగు పద్దతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, బోయినపల్లి వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని బుధవారం బోయినపల్లి కేంద్రం లోని రైతువేదిక లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా రైతులను వచ్చే వానకాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులందరూ పంట మార్పిడి పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ సహా సంచాలకులు, వేములవాడ డివిజన్ రామ రావు మాట్లాడుతూ రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు మరియు రావేప్ విద్యార్థినులు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి-నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి-కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండిబిభావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి-సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండిబి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలను రైతులకు వివరంగా తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే పైన తెలిపిన ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని శ్రీమతి. ప్రణీత ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ, రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వేములవాడ డివిజన్ వ్యవసాయ సహా సంచాలకులు రామారావు , మరియు జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి ప్రణీత, మండల పశు వైద్య అధికారి సతీష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు . శ్రీదేవి, లక్మణ్ మరియు రావేప్ విద్యార్థినులు మరియు ఉత్తమ రైతులు పాల్గొన్నారు.



## భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి మే 21: భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశానికి చేసిన సేవలు ఆదర్శనీయమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని బోయినపల్లి మండలం తడగొండ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . అనంతరం పలువురికి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించారనీ టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని యువతకు అవకాశం కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని రాజీవ్ గాంధీ సంకల్పించారన్నారు. ఓటు హక్కు 21 సంవత్సరాలు నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశం కల్పించిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, నాయకులు ఏనుగుల కనకయ్య, సంభ లక్ష్మీరాజం, జంగం అంజయ్య, ఉయ్యాల శ్రీనివాస్, గుడి రాజశేఖర్ రెడ్డి, దయ్యాల రాజశేఖర్, మహమ్మ ద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట మే 21 (వాయిస్ టుడే): జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆరవ ప్రధానమంత్రిగా గాంధీ నెహ్రూ కుటుంబం నుంచి మూడవ వ్యక్తిగా 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతిపిన్నవయస్కుడు అని, శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్టిటిఈ చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు అని, అతని వర్ధంతి రోజైన మే 21 నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం గా నిర్వహిస్తారు అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరుశరామారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదయ్య పిసిసి ప్రచార సభ్యులు సాయిని రవి, దేశిని కోటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, అలాగే మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్య, ముద్దమల్ల రవి, మండ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్, పోతుల శ్రీనివాస్ ఎండి సంజు పార్లపల్లి నాగరాజు మైస మహేందర్ చిలువేరు రాజమౌళి తిరుపతి శ్రీనివాస్ ఆడెపు కిరణ్ దొడ్డే నవీన్ రాజ్ కుమార్ అశోక్ కలీం అనిల్ సుధాకర్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



ఖమ్మం , మే 21 ( వాయిస్ టుడే): జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి భారత మాజి ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం మయూరి సెంటర్ నందు గల రాజీవ్ గాంధీ విగ్రహానికి మరియు కాలువ ఒడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చి సమాచార విప్లవ పితామహుడు గా పేరుపొందిన గొప్ప యోధుడు రాజీవ్ గాంధీనేనని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.

భారత ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ మరణాంతరం తన 40 ఏండ్ల వయసులో దేశానికే ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో రాజీవ్ పలు గొప్ప సంస్కరణలకు నాంది పలికారని అవి నేడు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపితం అవుతున్నాయని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించిందనీ కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో వారు అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని, రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారనీ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుందన్నారు. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించారని శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ మాటలను గుర్తు చేస్తూ తరతరాల శ్రమ ద్వారా నిర్మితమైన నాగరికత,మనది అని క్షీణించడానికి ఒక్క తరం చాలు, మన సోమరితనం, నిష్క్రియాపర్వం దానికి కారణం కాకూడదని,ప్రజాస్వామ్య విధానంలో దేశాన్ని నిర్మించేందుకు ఓర్పు పట్టుదల ఉండాలని అనేవారని కొనియాడారు.మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర,జిల్లా నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, యడ్లపల్లి సంతోష్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, మదూరి ప్రసాద్,చామకూరి వెంకటనారాయణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్,నగర కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్, కామా అశోక్, కాళంగి కనకరాజు, బెడద సత్యనారాయణ, బీరెడ్డి రమేష్, కాంపాటివెంకన్న, అవాజ్ గౌస్,గుడిపూడి గోపి, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, షేక్ పాషా, జాకీర్ హుస్సేన్, యూసఫ్, గోపాలరావు, బండి నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, జగదీష్ ,తిరుమలరావు,పత్తికొండ శ్రీను, వేణు,లక్ష్మీ,సుగుణ, జ్యోతి, రమాదేవి, జ్యోష్న, కలిమెల భద్రం, బడేమియా, వీరయ్య గౌడ్,నారాయణ,వాసిం భాయ్,నరసింహారావు, బచ్చలికూరీ నాగరాజు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే పార్కింగ్ చార్జీలు తగ్గించాలి!

ఖమ్మం, మే 21 ( వాయిస్ టుడే ): రైల్వే స్టేషన్ లోని పార్కింగ్ చార్జీలు తగ్గించాలని, అధిక టెండర్ల పేరుతో పార్కింగ్ షెడ్ పాట పాడి పేదలపై పార్కింగ్ చార్జీల తేరిట నిలువుదోపిడీ చేస్తున్న" రైల్వే పార్కింగ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు యు నాయకులు అధికారులను డిమాండ్ చేస్తూ,రైల్వే స్టేషన్ మేనేజర్ సుభాష్ చంద్రబోస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో ఉన్న పార్కింగ్ స్థలాలలను వేలంపాటలో అధిక ధరలకు పాట పాడుకొని రైల్వే స్టేషన్ పరిధిలో టూ వీలర్ పార్కింగ్ లో పెడితే రొండు గంటకు 15 రూపాయలు మూడు గంటలు కి అధికంగా 10రూపాయలు చొప్పున రెండు రోజులకు అక్షరాల 485 రూపాయలు వాహనదారులు దగ్గర నిలువుదోపిడీ వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టూ వీలర్ కాకుండా నాలుగు చక్రాల వాహనాలకు నెలకు పబ్లిక్ పేరుతో 2500 వరకు డబుల్ చార్జీ వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఇదేంటి ఇంత అధికంగా వసూళ్లు చేస్తున్నానని కాంట్రాక్టర్ ని అడగ టెండర్స్ లో అధిక ధరకే పాట పాడాము గనకనే ఇంత చార్జీలు



వసూలు చేస్తున్నాము అనడం విడ్డూరంగా ఉందన్నారు . ఒక ప్రయాణికుడు తన వెళ్ళవలసిన ట్రైన్ టిక్కెట్ కంటే ఎక్కువగా పార్కింగ్ పేరుతో వసూలు చేస్తున్నారని వారిపై ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వ విధానాల ఫలితంగానే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే పార్కింగ్ ఛార్జీలు తగ్గించకపోతే రైల్వే స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

## పీస్ కమిటీ సమావేశంలో రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ రాజు



ఖమ్మం , మే.21 ( వాయిస్ టుడే): మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలని రూరల్ సీఐ రాజు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ఖమ్మం రూరల్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ... బక్రీద్, హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి రూరల్ , ఏదులాపురం పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు.

ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు.

ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.

ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎడిటింగ్ చేసి విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ , పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు. సమావేశంలో ముస్లిం మైనార్టీ ప్రజలు పాల్గొన్నారు.



## గొర్రెల సహకార సంఘం సొసైటీ ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే21 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశువుల హాస్పిటల్స్ కి సరిపడా మందులు కొరత లేకుండా ప్రభుత్వం చూడాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడతా రవీందర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గొర్రెల మేకల పెంపకం దారులు సంఘం సమావేశం జరిగింది ఈ సమావేశానికి మల్లెబోయిన లింగయ్య అధ్యక్షతన స్థానిక యుటిఎఫ్ ఆఫీసులో సమావేశం జరగగా సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడతా రవీందర్ గారు మాట్లాడుతూ గొర్రెల సహకార సంఘం సొసైటీ ఎన్నికలు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుంది ఇప్పటికైన ప్రభుత్వం తక్షణమే గొర్రెల సహకార సంఘం సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పశువుల హాస్పిటల్ లో జీవాల్లకు సరిపడ మందులు లేవని రెండు సంవత్సరాలు నుంచి పశువుల హాస్పిటల్ లో నట్టల మందులు ఇవ్వట్లేదని తక్షణమే ప్రభుత్వం జిల్లాకు సరిపడా పశువుల హాస్పిటల్ సరిపడ మందులు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని మందులు కొరత లేకుండా ప్రభుత్వం చూడాలని అలాగే పశు సంవర్ధక శాఖ మంత్రిని కేటాయించాలని ఈ శాఖను ముఖ్యమంత్రి దగ్గర ఉంచుకోవడం వలన పశుసంవర్ధక శాఖ శాశ్వత డైరెక్టర్ను నియమించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ఉంది గొర్రె కాపరుల వల్ల సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు తక్షణమే ప్రభుత్వం పశుసంవర్ధక శాఖకు మంత్రిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కాత్రాల తిరుపతిరావు, సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొల్లి సత్యనారాయణ, కుమ్మరికుంట్ల సాంబశివరావు, మల్లెల రామనాథం, లిక్కి నరసింహారావు, బట్టా రామారావు, మర్రి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నకిలి పత్తి, విత్తనాలు కొని మోసపోవద్దు

### మండల వ్యవసాయశాఖ అధికారి వేణు యాదవ్

ముదిగొండ మండలం మే 21 వాయిస్ టుడే : రైతులు నకిలి పత్తి,విత్తనాలు కొని మోసపోవద్దని మండల వ్యవసాయశాఖ అధికారి వేణు యాదవ్ అన్నారు బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విత్తనాలు కొన్న రైతులు బిల్ తప్పనిసరిగా తీసుకోవాలని బిల్లును పంట కోతవరకు దగ్గర ఉంచుకోవాలని ఎవరైనా ఇంటి దగ్గరకు వచ్చి విత్తనాలు అమ్మితే కొని మోసపోవద్దని. లైసెన్స్ ఉన్న డీలర్) వద్ద మాత్రమే విత్తనాలను కొనాలని ఇంటి దగ్గరకి వచ్చి విత్తనాలు అమ్మితే కఠిన ఛర్యలు తీసుకుంటామని విత్తనాలకు సంబంధించిన వివరాలు బిల్ మీద సరిగా రాసారా, లాట్ నెంబర్, తయారి తేది, ముగింపు తేది సరిగా బిల్లు మీద రాశారా? దానికి సంబంధించిన ధర బిల్లు మీద సరిగా రాశారా అని చూసుకోవాలని ముఖ్యంగా డీలర్ సంతకం బిల్లు మీద ఉండాలని విత్తనాలు ఒకవేళ మొలకెత్తక పోతే మీ మండలంలో (ఉన్న డీలర్ దగ్గర తీసుకుంటే త్వరగా న్యాయం జరుగుతుందని తెలిపారు.

# 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు ఎల్లారెడ్డి పేట మండలంలో లక్ష్మీ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్ వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డి పేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్దిదారులు 30 రోజులు లోగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లబ్దిదారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ ఎల్లారెడ్డి పేట మండలం లో రెండో విడత క్రింద 643 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు లక్ష్మీ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్లో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో రెండో విడత కింద 643 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.

ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న 23 గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు.

30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ సవేరా బేగం, %రాూజూ% చైర్మెన్ గుండారపు కృష్ణ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో సత్తయ్య, తాసిల్దార్ సుజాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే21: సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ మరియు సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. చెరువులు కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, డి ఈ లు,సర్వేయర్లు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన లింగాల రవికుమార్

ఖమ్మం ఆర్చి మే 21( వాయిస్ టుడే): భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ నేతృత్వంలో ఖమ్మం పట్టణంలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాలలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం ఆధునిక టెలి కమ్యూనికేషన్ టెక్నాలజీ అభివృద్ధి సైన్స్ అండ్ టెక్నాలజీతో సాంకేతిక విప్లవం విద్య వైద్య రంగాలకు ప్రోత్సాహం ఓటు హక్కు వయసు 21 నుంచి 18 కి తగ్గించడం ద్వారా యువతి యువకులకు ప్రాధాన్యత పార్టీ పి రాయింపుల నిరోధక చట్టం లాంటి అనేక విప్లవాత్మక సంస్కరణలను అమలు చేస్తూ యువకుడిగా దేశం కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో ఎల్ టి టి ఈ ఉగ్రవాదులు మానవ బాంబుతో రాజీవ్ గాంధీని హతమార్చడం ఆనాడు దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందని రాజీవ్ మరణం దేశానికి అతి పెద్ద లోటుగా మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు రాజీవ్ గాంధీ సతీమణి సోనియా గాంధీ మరియు రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ దేశ ప్రజల కోసం అంకుటిత దీక్షతో కృషి చేస్తున్నారని లింగాల రవికుమార్ అన్నారు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖులు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పించారు.

## మహిళా సంఘం నాయకురాలు కుమారి మృతి

### అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించిన సిపిఎం కేంద్ర నాయకులు



సూర్యాపేట/ మునగాల: మే 21(వాయిస్ టుడే ప్రతినిధి) సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ములకలపల్లి రాములు సతీమణి ములకలపల్లి కుమారి , అనారోగ్యంతో హైదరాబాదు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మరణించడం జరిగింది. కామ్రేడ్ కుమారీ మృతి పట్ల పట్ల , సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి చెరుపల్లి సీతారాములు, తమ్మినేని వీరభద్రం,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, , మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి,సిపిఎం ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు జహంగీర్, సిపిఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, కార్యదర్శి వర్గ సభ్యులు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, జిల్లా, నెమ్మది వెంకటేశ్వర్లు, మట్టపల్లి సైదులు, దండా వెంకట్ రెడ్డి, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, సైదా ,కోట రమేష్, స్వరాజ్యం శ్రీరాములు,వీరాంజనేయులు , వెంకటేశ్వర్లు, ముత్యాలు ,సైదులు , బసవయ్య, కమిటీసభ్యులు, ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు ,సంతాపం తెలిపి నివాళులర్పించారు. కుమారీ మృతి పార్టీకి కుటుంబానికి తీరని లోటు అని వారన్నారు.



## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల.. మే 21(వాయిస్ టుడే)మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్ చౌరస్తా లో దివంగత నేత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగ చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ షాబాద్ దర్శన్, మొయినాబాద్ మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్,మాజీ పిఏసి ఎస్ చైర్మన్ చంద్రారెడ్డి,జంగయ్య, రామ్ రెడ్డి, రాజు గౌడ్, మహేందర్ ముదిరాజ్, రాఘవరెడ్డి, ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.